తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
19 జులై 2025
సంపుటి : 2
సంచిక : 339
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రాసిపెట్టుకో..
# మరో పదేళ్లు మాదే అధికారం



- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్లాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

కొల్లాపూర్,(**తరంగాలు**)
పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా చర్యలతో
# అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

మిగతా 2లో



హైదరాబాద్,
హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు.

# గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో
# గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్
- ఏపీలో పరిశోధనలు చేయండి, పెట్టుబడులు పెట్టండి
- తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
- ౦౦డు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు




అమరావతి,జూలై18(**తరంగాలు**)
గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు..

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్



- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

వివరాలు 2లో

# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు



2 లో
అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం
జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి

# ఉమ్మడి ఎపికన్నా..
# కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
- రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



కొల్లాపూర్,జులై 18(**తరంగాలు**)
తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత

మిగతా 2లో

# మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ

- ఆధారాలతో అడ్డంగా దొరికిన గత పాలకులు
- దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది
- టిడిపిపి సమావేశంలో చంద్రబాబు




2 లో

- మిగతా 2లో పేజీలో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463
శనివారం 19-7 -2025

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

(మొదటి పేజీ (తరువాయి)

పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంతణ్రకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు.

## తప్పలను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

విశాఖపట్నం,జులై 18 గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్ధసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్ధసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్ధ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

జనగామ,జులై 18 జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.

. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు

## గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...
## గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం



నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు- చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్ సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగ్రా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

# రాసిపెట్టుకో..
# మరో పదేళ్లు మాదే అధికారం




(మొదటి పేజీ (తరువాయి)

సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు.
కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు.

## టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష

అమరావతి,జులై 18: రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశర చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం,
మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు.

## ఉమ్మడి ఎపికన్నా..కెసిఆర్ హయాంలోనే దోపిడీ

(మొదటి పేజీ (తరువాయి)

పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన
పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట



తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు.

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

తొలి వార్షికోత్సవాన్నిపురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు.

## మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ




అమరావతి,జులై18 వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణ తుది దశకు చేరిందని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే ఇప్పటివరకు మాట్లాడలేదు. జగన్.. తాను చేసిన తప్పుల్ని కూడా మనమీదకు నెట్టేసే రకం. కేంద్రంలో తెదేపా కీలకపాత్ర పోషిస్తున్నందున ఎంపీల తీరు ఇంకా మెరుగుపడాలి. రాష్ట్ర అంశాలే ప్రధాన అజెండాగా ఎంపీలు ఇంకా బాగా మాట్లాడాలి. రాష్ట్ర ప్రగతిని దేశస్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదేనని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు.

# ఖానాపురంలో పద్య పఠన నైపుణ్య పోటీలు





ఖానాపురం, జులై 18,తరంగాలు : మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఎస్ ఎన్ టి ఏ వరంగల్ జిల్లా శాఖ, రాధాకృష్ణ సాహితీ వేదిక వరంగల్ వారు సంయుక్తంగా వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లల్లో పద్యపఠన నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఖానాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పిల్లలకు పద్య పఠణ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు.విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ యస్ దభీర్ పేట పాఠశాల పిల్లలు కార్తీక్, అక్షయ, చిత్ర, రచన,సాయిప్రియ, రాజేశ్వరీ పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారని కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ల్యాద లింగమూర్తి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పాఠశాలప్రధానోపాధ్యాయులు విజయ, గుండు సరిత తెలుగు ఉధ్యాయులు బేరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల కాలువకు మరమ్మతులు చేపట్టాలి

### గండ్లు పూడ్చి ఆయకట్టుకు రైతులకు నీరందించాలి

### ఎమ్మెల్యే గండ్ర కు రైతుల వినతి



గణపురం జూలై 18 తరంగాలు:గణపురం మండలంలోని చెల్పూర్ శివారు నల్ల కాలువకు మరమ్మతులు చేపట్టాలని గండ్లు పూడ్చి ఆయకట్టుకు నీరందించాలని శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఆయకట్టు రైతుల వినతి పత్రం అందజేశారు. మలహాల్ రావు మాటు ఆయకట్టు నల్ల కాలువ గండ్లు పూడ్చి వేసి మాటు నుండి చెల్పూరు కుందయ్యపల్లి శివారు వరకు కాలువ పూడికతీత పనులు చేపట్టాలని వ్యవసాయానికి నీరు అందని పరిస్థితి నెలకొందని ప్రతి సంవత్సరం కాలువలు పూడికతీత పనులు సక్రమంగా లేక కాలువ పొడుగునా భారీగా గండ్లు పడడం తో ఒక్కచుక్క నీరు కూడా చివరి ఆయకట్టు వరకు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఇప్పటికే వర్షాలు పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వరి నార్లు ఎండిపోతున్నాయని గణపురం చెరువు నీరు వృథాగా మోరంచ వాగులో పడి పోతున్నాయనికాలువలు సరిగా లేకపోవడం వల్లేనని, రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని కాలువలకు మరమ్మతులు చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## నర్సింహులపేట నూతన ఎంపీడీవోగా రాధిక



నర్సింహులపేట, జూలై 18 తరంగాలు:నర్సింహులపేట మండల నూతన ఎంపీడీవో గా రాధిక శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈమె నెక్కొండ, పెద్ద గూడూరు, లో వివిధ హోదాల్లో పనిచేసి బదిలీపై ఇక్కడ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన ఎంపిడిఓ కిన్నెర యాకయ్య చిన్న గూడూరులో ఎంపీడీవో కార్యాలయానికి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# నకిలీ ఎలక్ట్రికల్ వస్తువులు విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్టు



వరంగల్ ప్రతినిధి, జులై 18,తరంగాలు : వరంగల్, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ కంపెనీ బ్రాండ్లయిన పాలీకాబ్, వి.గార్డ్, గోల్డ్‌మెడల్, ఫీనోలెక్స్, చార్‌భుజా, యాంఖర్, లీగ్రాండ్ కంపెనీలకు సంబందించిన నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మట్టెవాడ, కేయూసి, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి సుమారు 32 లక్షల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు (కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు), ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1. పొనమారం చౌదరీ, వయస్సు 30, పెడగపల్లి డబ్బాలు,హన్మకొండ, 2. రాజ్‌పురోహిత్ బీరుసింగ్, వయస్సు 60, రామన్నపేట, వరంగల్, 3. కాంతిలాల్, వయస్సు 34, పెగడపల్లి డబ్బాలు, హన్మకొండ, 4. పురోహిత్ శ్రవణ్‌కుమార్, వయస్సు 28, హైదరాబాద్, 5. పురోహిత్ భరత్‌కుమార్,వయస్సు 35, హైదరాబాద్, 6.అమృత్ జైన్, వయస్సు 42, హైదరాబాద్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ వరంగల్ ట్రై సిటి పరిధిలో నకలీ ఎలక్ట్రికల్స్ వస్తువులను విక్రయించేందుకుగా నగరానికి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగానికి అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో వరంగల్ జె.పి.యన్, రోడ్‌లోని మహేంద్ర ఎంటర్‌ప్రైజెసన్, హన్మకొండలోని హనుమాన్ నగర్‌లోని శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ, కేయూసి పరిధిలో కెయూ రోడ్డులోని సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ షాపుల్లో ఒకే సమయంలో పోలీసులు దాడులు నిర్వహించగా ప్రజలను మోసం చేస్తూ నాణ్యత లేని మరియు ప్రముఖ కంపెనీ బ్రాండ్ల పేర్లతో నకిలీ ఎలక్ట్రికల్స్ వస్తువులైన కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులను విక్రయిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించడం జరిగింది. దీనితో పోలీసులు దాడులు నిర్వహించిన మూడు షాపుల నుండి పెద్ద మొత్తంలో నకిలీ ఎలక్ట్రికల్స్ గృహోపకరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మహేంద్ర ఎంటర్‌ప్రైజెస్‌లో సూమారు



10లక్షల 37వేలు, శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ దుకాణంలో 44 వేలు, సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ దుకాణంలో సుమారుగా 20 లక్షల 70 వేల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో ఈ మూడు దుకాణాలకు చెందిన యజమానులతో పాటు, నకిలీ సామాను విక్రయించేందుకు వచ్చిన నిందితుల్లో కేయూసి పరిధిలో ఇద్దరు, మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని, పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒకడైన పురోహిత్ భరత్ కుమార్‌పై హైదరాబాద్‌లో గతంలో మూడు కేసులు నమోదు కాగా, మరో ఇద్దరు నిందితులు పొనమారం చౌదరీ, కాంతిలాల్‌పై కెయూసి, హన్మకొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గతలో ఒకటి చోప్పున కేసులు నమోదు అయినట్లు డిసిపి తెలియజేసారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన వరంగల్ ఏ. ఎస్పీ శుభం,టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు, కెయూసి,



మట్టేవాడ,హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, గోపి, శివకుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆర్.ఎస్.ఐ భానుప్రకాశ్, ఏ.ఎస్.ఐలు రాజేశ్వరీ, ఉప్పలయ్య, కానిస్టేబుళ్లు సురేష్, సురేందర్, సాంబరాజులను డిసిపి అభినందించారు.

ప్రజలకు విజ్ఞప్తి:

నిందితులు ప్రఖ్యాత కంపెనీల నకిలీ ఉత్పత్తులను తయారు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారని, నకిలీ ఉత్పత్తులను గుర్తించడం ప్రజలకు కష్టమవుతుందని, ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రికల్ గృహోపకరణ ఉత్పత్తులను అధికారిక అవుట్‌లెట్‌లలో మాత్రమే కొనుగోలు చేయాలని అభ్యర్థించారు.అంతేకాకుండా, సంబంధిత కంపెనీలు తమ యొక్క ఉత్పత్తులకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని వార్తాపత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించడం ద్వారా ప్రజలకు నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలని కూడా అభ్యర్థించారు.

# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

## వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు అవుదాం- మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి, 18 జూలై, తరంగాలు: మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు.శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ

మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95శాతం మొక్కలు



నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100శాతం మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాలికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు.

ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు.పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి



మాట్లాడుతూ బల్దియా తరపున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 19-7 -2025

## నీరుడు సాయమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు..





పాలేరు ఆర్సీ,19జూలై (తరంగాలు తిరుమలాయపాలెం మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్, మాతృమూర్తి నీరుడు సాయమ్మ 95 సంవత్సరాల వృద్ధ వయసు కలిగిన వారు అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ శుక్రవారం దేవుని సన్నిధిలో నిద్రించుచుండెను విషయం తెలుసుకున్న మాలమహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, ఉన్నం రాజశేఖర్ , మాల మానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్, తిరుమలయపాలెం మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మాల మహానాడు మండల గౌరవ సలహాదారులైన నీరుడు లాజర్ ,తిరుమలాయపాలెం మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాశమల్ల మహేందర్, ఎలమద్రి ఆంజనేయులు, సంకి దేవ సుందర్, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసినారు.

## దళిత జర్నలిస్టుల కేసముద్రం మండల కమిటీ ఎన్నిక



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై. 18, (తరంగాలు)
దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కో కన్వీనర్ అంబాల కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక శుక్రవారం హరిహర గార్డెన్లో కేసముద్రం మండల నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కేసముద్రం మండల గౌరవ అధ్యక్షుడు పందుల రవిచంద్ర, అధ్యక్షుడు జన్ను శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమారపు శ్రీరాములు, ఉపాధ్యక్షులు మారపాక జగన్, కోశాధికారి మిట్టగడుపుల మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, సభ్యులు గా మంద విక్రమ్, చంద్రగిరి వంశీ, ని ఎన్నుకోవడం జరిగింది.

## స్తంభాద్రి సొసైటీ సమస్యలపై ఎస్సీ కి వినతి పత్రం

### - అధ్యక్షులు బోడపట్ల కృష్ణ



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 18(తరంగాలు) ఖమ్మం : స్తంభాద్రి సొసైటీ మెంబర్స్ సొసైటీ లో ఉన్న సమస్యలపై ఎస్సీ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఖమ్మం జిల్లా సూపర్నెంట్ ఇంజనీర్ స్తంభాద్రి సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు బోడపట్ల కృష్ణయ్య,సాయి,దినేష్, కన్నయ్య,సుధాకర్,జానీ,జానీ మియా,అందరం కలిసి ఎస్సి కి మా సమస్యల మీద మెమొరండం ఇవ్వడం జరిగింది.ఎస్సీ ఇట్టి విషయంలో సానుకూలంగా ఎస్సీ స్పందించారు.మీ విషయాన్ని సిఎండి దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిచారు.ఎస్సీ తో పాటు ఎస్ఏఓ శ్రీధర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్, ప్రతినిధి జూలై.18, (తరంగాలు)
మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కొరకు వికలాంగులు,వయో వృద్ధుల శాఖ,హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫొటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా పరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో %http://wdsc .telangana. gov.in% నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్

**(ఎన్ టి ఈ పి) నేషనల్ టి.బి.ఎలిమినేషన్ ప్రోగ్రాంలో భాగంగా 48వ డివిజన్లో మెగా హెల్త్ క్యాంప్ ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ తోటరామారావు**

ఖమ్మం జిల్లా బ్యూరో:జూలై18(తరంగాల) ఖమ్మం : స్థానిక 48వ డివిజన్ లోని సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నేషనల్ ఎలిమినేషన్ టిబి ప్రోగ్రాంలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పాల్గొన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంపును ఉద్దేశించి కార్పొరేటర్ గోవిందమ్మ మాట్లాడుతూ టి.బి.వ్యాధిగ్రస్తులకు తమ ప్రాంతానికి వచ్చి తగు మందులను,పోషకాహార సూచనలు చేసే విధంగా హెల్త్ క్యాంపును నిర్వహించడం చాలా ఆనందకరమైన విషయమని.ఏప్రిల్ 1వ తారీకు 2018 నుంచి రిజిస్టర్డ్ అయినా ప్రతి టీ.బి.రోగికి వారి చికిత్స కాలం వరకు ఆహార పోషణ నిమిత్తం 1,000 నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమాయతాయని అధికారులు తెలియజేశారని.కావున అటువంటి రోగులు ఈ



సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలియజేశారు.ద
ఈ హెల్త్ క్యాంపులో ప్రముఖ వైద్యులు టీ.బి.రోగులతో పాటు సాధారణ సీజనల్ వ్యాధుల బాధితులకు కూడా పలు రకాల చికిత్సలను అందించి ఉచిత మందులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు,ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్,డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ,మైనారిటీ నాయకులు బాబా,డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్,ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- **రాష్ట్ర మంత్రి పొంగులేటి,ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
- **అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు**
- **కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ**
- **కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం**





ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై18(తరంగాలు) ఖమ్మం : కొత్తగూడెం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపుని చ్చారు.శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి,సుజాతనగర్,లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులుదకార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు,అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,
పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని,కుంగిన కాళేశ్వరం,దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు.ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు.అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం
దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు.కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని,మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.
ఈ సమావేశాల్లో..:తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

- **మహిళలకు ఈ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే**
- **మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**
- **మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**






మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 18, ( తరంగాలు)
దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.మహిళలను కొటీశ్వరుల్ని చేయడమే లక్ష్యమని అన్నారు.ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ,బస్సులు,పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి తోడ్పాటునందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 4 మండల సమాఖ్యలు,204 గ్రామా సంఘాలు, 5,243 స్వయం సహాయక బృందాలకు 55,278 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది.బ్యాంకు లింకేజి ద్వారా (3,033) గ్రూపులకు 241.58 కోట్ల రూపాయల ఋణాలు మంజూరి (10,652) గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడమైనదని, 2,410 ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడమైనదని, 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేయడమైనదని 1 మిల్క్ పార్లరు, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, 1 ఆర్.టి.సి బస్సు మహబూబాబాద్ మండలానికి మంజూరి అయినదని నెలకు రూ. 69,468/- అద్దె సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించుట జరుగుతున్నదని, (35,206) స్కూల్ యూనిఫాంలు (241) మంది మహిళా టైలర్లతో కుట్టించడం జరిగిందని, లోన్ బీమా క్రింద (31) క్లెయిమ్ లకు గాను 27.43 లక్షల రూపాయలు మంజూరి చేయడమైనదని అన్నారు. సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచే చనిపోయిన ఆమె అప్పు గరిష్టంగా 2.00 లక్షల వరకు మాఫీ చేయబడునని ప్రమాద భీమా క్రింద (4) క్లెయిమ్ కు గాను రూ.40.00 లక్షలు మంజూరి చేయడమైనదని (సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోయిన / శాశ్వత అంగవైలక్యం (100%) జరిగితే, రూ.10.00 లక్షల వరకుమంజూరిచేయబడునుని అమ్మ ఆదర్శ పాటశాల కమిటి చైర్మన్ గా మహిళా సంఘ సభ్యులను నియమించి (34) స్కూల్లలో 2.98 కోట్ల రూపాయలకు సంబంధించిన నిర్మాణ మరియు నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14 మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రభీ- 2025 సీజన్లో 1.54 లక్షల క్వింటాళ్ళ వడ్లు కొనుగోలు చేయడం ద్వారా 50.84 లక్షల రూపాయలు కమిషన్ పొందడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా వనమహోత్సవం




మహబూబాబాద్,ప్రతినిధి,కేసముద్రం జులై. 18, ( తరంగాలు )
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేసముద్రంలోవనమహోత్సవాన్ని జూలై 18న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. డి. రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కళాశాల పరిసరాల్లో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పలు మొక్కలను నాటి పచ్చదనం అభివృద్ధికి సహకరించారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు స్వయంగా తీసుకోవడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా డా. రాజు మాట్లాడుతూ, “పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి దానిని పెంచుకుంటే భవిష్యత్ తరం కోసం ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలుగుతాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, ఉడుత రవి, యాదగిరి , సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుల సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**బీజేపీ,బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం**




మహబూబాబాద్, ప్రతినిధి జులై. 18, (తరంగాలు )
శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గూడూరు మండలంలోని ఉమ్మడి గుండెంగ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 18 నెలలో కాలంలోనే ప్రజా పాలన,సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై బీజేపీ పార్టీ, బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాసులు

మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై. 18, (తరంగాలు)
కేసముద్రం మండలం కల్వల మోడల్ జూనియర్ కళాశాల యందు ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో గవర్నమెంట్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు. శుక్రవారం నుంచి గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు నీట్ జేఈఈ క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఫిజిక్స్ వాళ్ళ ఖాన్ అకాడమీ ఆన్లైన్లో ఫ్రీ కోచింగ్ తరగతులు ప్రారంభమైనట్లు ఆయన వివరించారు.బైపిసి విద్యార్థులకు నీటికి సంబంధించిన తరగతులు ఎంపీసీ విద్యార్థులకు జేఈఈ సంబంధించిన తరగతులు ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు ఆన్లైన్లో ప్రారంభం అయినట్లు తెలిపారు. మోడల్ కాలేజీలో రెగ్యులర్గా జరిగే తరగతులతో పాటు ఫ్రీ ఆన్లైన్ తరగతులు ప్రతిరోజు ఇంటర్ బోర్డు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్ ,శ్రీదేవి, దుర్గాప్రసాద్,యాకయ్య ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- నమ్మశక్యం కాని ఫలితం
- ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్ కిరణ్ కుమార్




ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 18(తరంగాలు) ఖమ్మం : సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్.కిరణ్ కుమార్ తెలిపారు.మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు,రెండు కాళ్ళ నొప్పి,చేతులలో పట్టు కోల్పోవటం,తలనొప్పి,వాంతులు,ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని,ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని,ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు.ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని “శ్వానోమా”గా నిర్ధారించటం జరిగిందన్నారు.వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి,అంతర్గత కరోటిడ్ ఆర్జరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు.

రెండవ దశలో,రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి,సి1 ఆర్చ్ను అతి జాగ్రత్తగా వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ ను వేరుచేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు.ఈ క్లిష్టమైన ట్యూమర్ ను తొలగించడానికి అత్యాధునిక కలర్ డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్,యం.ఆర్.ఐ.ని ఉపయోగించటం జరిగిందన్నారు.శస్త్ర చికిత్స సమయంలో న్యూరోమానిటరింగ్ ను ఉపయోగించి నరానికి సంబంధిత పర్యవేక్షణను నిర్వహించామని,శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఎడమచేతిలో నొప్పి తగ్గిందని,పట్టుదల మెరుగుపడిందని,కొత్తగా ఎలాంటి నర సంబంధిత లోపాలు కనిపించలేదని వెల్లడించారు.పేషంటు 5 నెలల తరువాత పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతోందని,ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్సలు ఉండాలని సూచించారు.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సకు సహకరించిన వైద్య బృందాన్ని యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించిందని డాక్టర్ కె.ఎస్.కిరణ్ కుమార్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఏజిఎం చంద్రశేఖర్,బాధితురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత

- రాష్ట్రవ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల
- అన్ని పథకాలు మహిళల పేరునే,ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే
- సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,పోలీస్ కమీషనర్ సునీల్ దత్









ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 18(తరంగాలు) ఖమ్మం :రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి,శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని,ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు.మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని,రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు.మహిళల రుణాల రికవరీ 99 శాతం,కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు.జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే,స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని,సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు.రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నా మని,అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు.నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు,గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,లోన్లు,ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని,ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు.భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి,ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి,వాకింగ్ చేస్తే,అన్ని బాధలు మర్చిపోయి,ద ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి,జంతువుల తెచ్చి,పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు,ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా,హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం,మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని,ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు.ఖమ్మం పచ్చగా,పరి శుభ్రంగా,ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు .కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు.ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ,అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి,వారికి 5.6 కోట్ల రూపాయలు,వడ్డీ లేని రుణాలు అందించి ,అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి,రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని,ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు.ప్రమాద భీమా,లోన్ భీమా,జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు,60 వేల కొత్త సభ్యుల చేర్పు,ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు,ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు,ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు,మరణించిన 15 మంది సభ్యులకు రూ.11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి,సంబంధిత సంఘాలకు చెక్కులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య,డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత,హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ,కార్పొరేటర్లు,మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు,అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

జఫర్గడ్ ప్రతినిధి, జులై 18,(తరంగాలు): ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో ప్రాతినిథ్యం ఉండేలా సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు అత్యధిక స్థానాలు గెలుపొందేల స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం పార్టీ జఫర్గడ్ మండల కమిటీ సమావేశం ముక్కెర గంగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు అనేక సమస్యల తో గ్రామాలలో ప్రజలు స్థానికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు తీవ్ర వర్షపాతం పరిస్థితుల్లో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని వేసిన పంటలన్నీ దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం వేగవంతంగా శ్రీకారం చుట్టాలని వృద్ధులు వితంతు వికాలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ ప్రతి గ్రామపంచాయతీలో మండల సభలో జిల్లా వ్యాప్తంగా ప్రాతినిధ్యం ఉండేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ వడ్లకొండ సుధాకర్ అజయ్ ,నక్క యాకయ్య గ్రామ సీనియర్ నాయకులు ఉప్పునూతల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

- రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, 18 జూలై, తరంగాలు**: జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు.చెన్నారావు పేట మండలంలో 350 , మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగ్గొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, , గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ, 1078 మంది పేర్లు నమోదు, ఖిలా వరంగల్ లో 1197 రేషన్ కార్డులు జారీ, 3898 పేర్లు నమోదు, నల్లబెల్లి మండలంలో 79 రేషన్ కార్డులు జారీ, 1162 కార్డులో పేర్లు నమోదు, నర్సంపేటలో 281 కార్డులు జారీ, 2071 పేర్లు నమోదు, నెక్కొండ మండలంలో 800 రేషన్ కార్డులు జారీ, 3183 కార్డులలో పేర్లు నమోదు, పర్వతగిరి మండలంలో 323 కార్డులు జారీ, 1853 కార్డులలో పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగె%శీ% మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డులో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.

ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని

కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎరువులు,పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి

- యూరియా,ఫర్టిలైజర్స్, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు



మహబూబాబాద్, ప్రతినిధి, జులై.18, ( తరంగాలు)ఎరువులు,పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మండల విస్తరణ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు అమలుపై ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే కార్యక్రమాలు పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతు భరోసా, రైతు బీమా, ఫార్మర్ రిజిస్ట్రీ విత్తనాల మినీ కిట్స్ పంపిణీ, విత్తన ఉత్పత్తి కింద ఇవ్వబడిన మేలైన కిట్స్ తదితర కార్యక్రమాల పట్ల రైతులకు సేవలు అందించాలనీ సూచించారు.మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు,పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి యూరియా,డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, తదితర ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో ప్రైవేటు డీలర్స్ దగ్గర ఉన్న యూరియా,డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, ల స్టాక్ లను తనిఖీ చేస్తూ ఉండాలని, ఎవరైనా అధిక ధరలు ,కల్తీ విత్తనాలు ఎరువులు, అమ్మిన యెడల ప్రభుత్వం సూచించిన ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.టెక్నికల్ ఏవో విజ్ఞాన్, మోహన్ రాజు, జావిద్ ఖాన్, టెక్నికల్ ఏ డి ఏ మురళి, ఏడిఏ విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకరు..


- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన విస్తృతస్థాయి సమావేశం..



పరకాల, జులై 18,తరంగాలు :బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో పరకాల మరియు నడికుడ మండలాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో కార్యకర్తల అనుభవాలను మాజీ ఎమ్మెల్యేతో పంచుకున్నారు.గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..రైతులకు అన్యాయం చేసి..మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం..రైతులకు ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వలె..రైతు భీమా ఎగవేత..రైతుబంధు ఎగ్గొటింది.. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించకపోవడమే కాకుండా ధాన్యం కొనుగోలు సకాలంలో చేయక చేతికందిన పంట వర్షానికి తడిసి ముద్దయితే కనీసం రైతును ఓదార్చలే ఈ కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు.కాంగ్రెస్ అంటేనే కరువు..ఆరుగాలం కష్టంచేసే రైతన్నలకు ఎరువులు కోసం ఉదయం నుండి పడిగాపులు కాస్తూ రైతుల అవస్థలు పడుతున్నారు.చెప్పులను క్యూ లైన్లో పెట్టి రైతులు, మహిళా రైతుల ఇబ్బందులు పడుతున్నారు.పొలం పనులు వదులుకొని రోజంతా తిప్పలు పడితే, రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులు ఎందుకివ్వరని రైతులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.అన్నం పెట్టె రైతన్నలపై అక్రమ కేసులు పెట్టింది ఈ ప్రభుత్వం.కనీసం వ్యసాయానికి ఎరువులు అందివ్వని ఈ చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలన్నారు.50 సార్లు ఢిల్లీ వెళ్లి 50 బస్తాల యూరియా తీసుకురాలేదు ముఖ్యమంత్రి.ఎరువుల సరఫాలో ఈ ప్రభుత్వం విఫల చెందింది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటలకు తావులేదు.రైతులకు కావాల్సిన ఎరువులను ముందస్తు ప్రణాళికతో అందుబాటులో ఉంచిన ఘనత కేసీఆర్ ది అన్నారు.తెలంగాణ ప్రధాన సమస్యగా మారిన నీటి సమస్యను శాశ్వతముగా పరిష్కరించేందుకు దేశానికే తలమానికంగా నిలిచేలా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించి తెలంగాణ సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్.కేవలం రాజకీయ కక్షసాగింపుకు నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ కూలిందని దుష్ప్రచారం చేసి వదిలేసింది.మన నీళ్ళ కోసం మరో ఉద్యమం- ప్రజా పోరాటానికి తెలంగాణ సన్నద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి నేడు రాష్టంలో నెలకొంది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లను పెంచి ఇస్తామని ఎన్నికల్లో గప్పాలు కొట్టిన రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుడు ఏమోగానీ ఉన్న పెన్షన్లే రెండు నెలలు ఎగ్గొట్టిండు ప్రజలను మోసం చేసిండు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ల సమక్షంలో అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకంలో 3000 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.ఇండ్లు నిర్మాణం కూడా లబ్ధిదారులు ప్రారంభించారు.బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారి అనుచరులకు,కార్యకర్తలకు ఇండ్లు ఇవ్వాలనే నెపంతో గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వపోకా అవి రద్దు చేసింది.

# కేంద్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి




హన్మకొండ ప్రతినిధి, జులై 18,తరంగాలు :కేంద్ర మంౖ తుల పర్యటనను విజయవ ంతం చేయాలని బిజెపి హనుమక ొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు.ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన కోచ్ ఫ్యాక్టరీనీ 2023 సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ( ఆర్ఎంయు) కు భూమిపూజ చేశారు. ఆనాడు ప్రారంభమైన నిర్మాణం పనులు ఇప్పుడు దాదాపు 60-70 శాతం వరకు పూర్తయ్యాయి. వాటిని పరిశీలించడానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ కి ప్రత్యేక రైలులో చేరుకొని అక్కడి నుండి కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించనున్నారు.

ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతు బిజెపి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రులను భారీ ర్యాలీగా రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ కు చేరుకుంటామని. కావున ఈ యొక్క పర్యటన కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ప్రతి ఒక్కరు హాజరై వారి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళిప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, డా. సిరంగి సంతోష్, జిల్లా నాయకులు, డివిజన్,మండల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్, జూలై 18, తరంగాలు: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతోపాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయంలో ఆగస్టు 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్ ను ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందు ఉంటానన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగరి గారి ప్రీతం డిఎస్ఎస్ భవన్ లో పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని అభివర్ణించారు.




# బంగారం కొనాలనుకునేవారికి షాక్..

నేటి బంగారం ధరలు ఇలా..

భాగ్య నగరంలో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,330 రూపాయల దగ్గర..10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,050 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,500 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,340 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,060 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,510 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.



# విప్రో లాభం రూ.3,336 కోట్లు

న్యూఢిల్లీ: దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ కంపెనీ విప్రో ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికానికి (క్యూ1) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 9.8 శాతం వృద్ధితో రూ.3,336.5 కోట్లకు పెరిగింది. కొత్త కాంట్రాక్టులు భారీగా దక్కడం ఇందుకు దోహదపడింది. క్యూ1లో సంస్థ ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదలతో రూ.22,134.6 కోట్లకు చేరుకుంది. ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం విప్రో లాభం 7 శాతం, ఆదాయం 1.6 శాతం తగ్గాయి. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.5 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు అర్హులైన షేర్‌హోల్డర్లను ఈ నెల 28న రికార్డు చేయనున్న కంపెనీ.. ఆగస్టు 15న డివిడెండ్ చెల్లింపులు చేపట్టనున్నట్లు తెలిపింది. మరిన్ని వివరాలు..




అమెరికన్ కరెన్సీలో 258.74 కోట్ల డాలర్లుగా నమోదైంది. మార్చి క్వార్టర్‌తో పోలిస్తే ఈ రెవెన్యూ 0.3 శాతం తగ్గగా.. గత జూన్‌తో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే 1.5 శాతం క్షీణించింది. కాగా, ఈ సెప్టెంబరుతో ముగియనున్న రెండో త్రైమాసికం (క్యూ2)లో ఐటీ సేవల విభాగ ఆదాయం 256.0-261.2 కోట్ల డాలర్ల స్థాయిలో ఉండవచ్చని కంపెనీ అంచనా వేసింది. అంటే, క్యూ1తో పోలిస్తే ఈ విభాగ ఆదాయ వృద్ధి మైనస్ 1 నుంచి ప్లస్ ఒక శాతం శ్రేణిలో ఉండవచ్చని సంస్థ భావిస్తోంది.గడిచిన మూడు నెలల్లో విప్రో మొత్తం 497.1 కోట్ల డాలర్ల ఆర్డర్లు దక్కించుకుంది. అందులో 267 కోట్ల డాలర్ల విలువైన భారీ డీల్స్ కూడా ఉన్నాయని కంపెనీ తెలిపింది.మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ చివరి నాటికి విప్రో ఉద్యోగుల సంఖ్య 114 మేర తగ్గి 2,33,232గా నమోదైంది. గడిచిన మూడు త్రైమాసికాలుగా కంపెనీ ఉద్యోగుల వలసల రేటు 15 శాతం స్థాయిలో నమోదవుతూ వస్తోంది.

గురువారం బీఎసఈలో కంపెనీ షేరు 0.93 శాతం తగ్గి రూ.260.25 వద్ద ముగిసింది.

# వేతన జీవులకు అక్కరకొచ్చే 50-30-20 ఫార్ములా

జీవితంలో ఆర్థిక లక్ష్యాలను చేరుకునేందుకు వేతన జీవులు తప్పనిసరిగా పాటించాల్సిన ఫార్ములా 50-30-20. అంటే జీతంలో 50 శాతం అవసరాలకు, మరో 30 శాతం నచ్చిన వస్తువుల కొనుగోలుకు, మిగతా 20 శాతం పొదుపునకు కేటాయిస్తే లైఫ్ హ్యాపీగా గడిచిపోతుందని నిపుణులు చెబుతున్నారు.కొందరికి అవసరాలకు సరిపడా డబ్బు ఉండదు. మరి కొందరికీ ఖర్చు విషయంలో అదుపు ఉండదు. దీంతో ఎంత సంపాదించినా నెలాఖరుకు రిక్త హస్తాలే మిగులుతాయి. అయితే, ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు ఓ ముఖ్య సూచన చేస్తున్నారు. ఈ సూచనను యథాతథంగా ఫాలో అయితే లైఫ్‌లో నిశ్చితంగా ఉండొచ్చట. మరి వారు చెబుతున్నా 50-30-20 ఫార్ములా



ఏంటో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం.నిపుణులు చెప్పేదాని ప్రకారం, నెల నెలా వచ్చే జీతాన్ని మూడు భాగాలుగా విడగొట్టాలి. ఒకటి అవసరాల కోసం, రెండోది మనసుకు నచ్చిన ఖర్చుల కోసం, మూడో భాగాన్ని పొదుపు కోసం కేటాయించాలి. అవసరాల కోసం శాలరీలో 50 శాతాన్ని కేటాయించాలి. ఇక ఇష్టాయిష్టాలు తీర్చుకునేందుకు మరో 30 శాతం ఖర్చు పెట్టొచ్చు. చివరిగా మిగిలిన 20 శాతాన్ని మాత్రం ఖచ్చితంగా భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేయాలి.

# ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



: భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యి తో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలా ఏదైనా సరే నెయ్యి లేకుండా తినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు.

రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు.
ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# తలకాయ కూరను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలిస్తే..

ఆదివారం వచ్చిందంటే చాలు.. చాలా మంది నాన్ వెజ్ తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే కొందరు చికెన్ తింటే కొందరు మటన్ లేదా చేపలు, రొయ్యలు తింటారు. అయితే మటన్ తినే చాలా మందికి ఇష్టమైన వంటల్లో తలకాయ కూర కూడా ఒకటి. సరిగ్గా వండాలే కానీ తలకాయ కూర ఎంతో టేస్టీగా ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో లభించే తలకాయ కూర అంటే చాలా మంది లొట్టలేసుకుంటూ తింటారు. అయితే కూరను తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దీంతో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అన్న వివరాలు చాలా మందికి తెలియవు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం మేక తలకాయ కూరను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. అలాగే ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. 100 గ్రాముల తలకాయ కూరను తింటే సుమారుగా 200 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 30 గ్రాములు, కొవ్వులు 20 గ్రాములు లభిస్తాయి.





**పోషకాలు అధికం..**

తలకాయ కూరలో అనేక విటమిన్లు, మినరల్స్ సైతం ఉంటాయి. విటమిన్లు బి12, బి2, బి3, బి6, సి, ఎ, ఇ, కె లతోపాటు జింక్, ఐరన్, ఫాస్ఫరస్, సెలీనియం, కాపర్, పొటాషియం, మెగ్నిషియం, క్యాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల తలకాయ కూరను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. శరీరానికి పోషణ లభిస్తుంది. ఈ కూరను తినడం వల్ల ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రోటీన్ల వల్ల కండరాల నిర్మాణం జరుగుతుంది. కండరాలకు మరమ్మత్తులు నిర్వహించబడతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కండరాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

శక్తి లభిస్తుంది. ఎక్కువ సేపు పని చేయగలుగుతారు. నీరసం, అలసట అనేవి రావు.


**ఎముకల ఆరోగ్యానికి..**

మేక తలకాయ కూరలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తక్కువగా ఉన్నవారు తరచూ తలకాయ కూరను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇందులో జింక్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఈ కూరలో ఉండే ఫాస్ఫరస్, క్యాల్షియం ఎముకలకు ఎంతో మేలు చేస్తాయి. ఈ కూరను తింటే విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఈ కూరలో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అందువల్ల దీన్ని తింటే థైరాయిడ పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు తలకాయ కూరను తరచూ తింటే మేలు జరుగుతుంది.

**విటమిన్ బి12 కోసం..**

తలకాయ కూరలో కాపర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది మన శరీరానికి శక్తి లభించేలా చేస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. తలకాయ కూరలో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. చాలా మందికి విటమిన్ బి12 లోపం వస్తుంది. అలాంటి వారు ఈ కూరను తింటే విటమిన్ బి12 లోపం నుంచి బయట పడవచ్చు. విటమిన్ బి12 వల్ల శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మెడ, వెన్ను, భుజాల నొప్పులు తగ్గిపోతాయి.

# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన...కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ




అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు.

రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది.

## సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు


### స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట



చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?‘ అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

------

**సప్త లోకాలను దాటుకుంటూ పోయాం**






## రామయణంలో సీతగా సాయిపల్లవి

గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక

భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, -టె-క్నికల్ టీ-మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ-వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది.

## సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి



తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మినన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.



## 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.